

2లో

## గీతంలో ఆకట్టుకున్న కళా ప్రదర్శన




# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

బుధవారం 5 నవంబర్ 2025 | పేజీలు : 10




# మంత్రి ఇలాకాలో 'ప్రజావాణి' కి సుస్తీ చేసింది!

- సమస్య పరిష్కారానికి చొరవ చూపని అందోల్ ఎమ్మార్వో
- ప్రజావాణి దరఖాస్తులకు స్పందన కరువైంది
- మూడు వారాలైన కదలని యంత్రాంగం
- నిమ్మకు నీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి అధికారులు
- మంత్రి దామోదర ఇలాకాలోనే ఇలా ఉంటే మారుమూల ప్రాంతాల్లో పరిస్థితి ఏమిటంటూ నిట్టూరుస్తున్న ప్రజలు

2లో

అందోలులో జరిగే ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారా? మీ సమస్య అధికారుల దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా? మీ ఆలోచన ఏదైనా.. సమస్య ఎవరిదైనా.. ఆ దరఖాస్తు బుట్టదాకలే..ఇక్కడ జరిగే ప్రజావాణికి సుస్తీ చేసింది. మీరు అందోలు ప్రజావాణిలో చేసే దరఖాస్తులు బుట్ట దాఖలు కాక మానదు. ఆందోల్ మండల తాసిల్దారు కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో మూడు వారాల క్రితం అందోల్ మండల పరిసర ప్రాంతాల ప్రజలు ప్రయాణంలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరిస్తూ.. అన్నా సాగర్ నుండి దానం పల్లి వరకు రోడ్డు కు ఇరువైపులా దట్టంగా పెరిగి రోడ్డు పైకి విస్తరించిన పిచ్చిమొక్కలను తొలగించాలని కోరుతూ ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. అయితే వెంటనే స్పందించి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడిన ఎమ్మార్వో ఆ తరువాత ఆ విషయాన్ని ఎందుకో పక్కన పెట్టేసారు.



## ప్రైవేటు ఆసుపత్రితో ప్రభుత్వ ఆంబులెన్స్ దోస్తాన్

- ప్రభుత్వ ఆసుపత్రి ఆంబులెన్స్ ప్రైవేట్ హాస్పటల్ కు ఎందుకు వెళ్తుంది?
- కొండాపూర్ లో ఎక్కడ ప్రమాదం అంబులెన్స్ లో వెల్లెస్ హాస్పిటల్ కు తరలిస్తున్న డ్రైవర్.
- సంబంధిత అంబులెన్స్ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలి.

కొండాపూర్ ప్రజా జ్యోతి

రాష్ట్ర ప్రజల కోసం అత్యవసర సమయంలో ప్రమాదవశాత్తు ఏదైనా జరిగినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం 108 ఫోన్ చేస్తే అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని నేరుగా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోపోవలసి ఉంటుంది. దీనికి విరుద్ధంగా కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న అంబులెన్స్ మాత్రం ఎక్కడ ప్రమాదం జరిగిన, ఎలాంటి ఇతర ఇబ్బంది సమస్యలు ఉన్న నేరుగా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లకుండా గత మూడు నాలుగు నెలల నుండి సంగారెడ్డి చౌరస్తా పక్కన ఉన్న వెల్లెస్ ఆసుపత్రికి తరలిస్తున్నారు. ప్రైవేటు ఆసుపత్రితో కొండాపూర్ ప్రభుత్వ వైద్యాధికారి, అంబులెన్స్ డ్రైవర్ ప్రైవేటు ఆసుపత్రితో కుమ్మకై ముడుపులకు, (కమిషన్లు) మాట్లాడుకుని ఈ వ్యాపారం చేస్తున్నారా? ఈ ప్రభుత్వ ఆసుపత్రికి ప్రైవేటు ఆసుపత్రి మధ్యలో ఉన్న అంతర్యం ఏమిటి? నిన్నటికి నిన్న సోమవారం మధ్యాహ్నం కొండాపూర్ మండల పరిధిలోని అదిలాబాద్, తోగర్ పల్లి మధ్యలోఓ కారు ,ఓ కారు, మోటార్ సైకిల్ 'ఢీ' కొనగాద్విచక్ర వాహనం ఢీకొనగా స్థానికులు 108 నెంబర్కు ఫోన్ చేయగా వచ్చిన కొండాపూర్ అంబులెన్స్ కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి లేదా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లాల్సింది పోయి సంగారెడ్డి లో ఉన్న ప్రైవేట్ వెల్లెస్ హాస్పిటల్కు తరలించడం ఎంతవరకు న్యాయమని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న మండల వైద్యాధికారిపై అలాగే అంబులెన్స్ డ్రైవర్ పై జిల్లా సంబంధిత అధికారులు చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని మండల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## జీవితంలో గెలవాలంటే క్రమ శిక్షణ ముఖ్యం

- సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి
- బట్టి చదువులకు స్వస్తి చెప్పాలి
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

## రైతులంటే వ్యవసాయ అధికారులకు చిన్న చూపా?

కొండాపూర్ ప్రజా జ్యోతి కొండాపూర్ మండల పరిధిలోగల గ్రామాలలో ఇటీవల అకాల వర్షాలు కురవడంతో పత్తి,మొక్కజొన్న, వరి,చిక్కుడు, మిరప, టమాటా, క్యారెట్, కుసుమ మొదలగు పంటలు అకాల వర్షాలకు కుళ్ళిపోయి నీలమట్టమై రైతన్నకు కన్నీళ్లు మిగిల్చాయి. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట నష్టపోయిన రైతులకు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు నష్టపరిహారం అందించాలని ఆదేశాలు జారీ చేసిన గ్రామాలలోకి రాని వ్యవసాయ అధికారులు. నిర్లక్ష్యం వహించి ఇకనైనా పంటల నష్టపోయిన రైతుల పొలాల వద్ద నష్టపరిహారం సేకరించి రైతులకు కొండాపూర్ మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## గీతంలో ఆకట్టుకున్న కళా ప్రదర్శన

### భరతనాట్యం, కూచిపూడి, కర్ణాటక సంగీతంలో విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** హైదరాబాద్ గీతం (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ)లోని స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్‌హెచ్ఎస్) లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో 'సాధన-2025' పేరిట మంగళవారం విద్యార్థుల కళాత్మక ప్రతిభా ప్రదర్శన ఘనంగా జరిగింది. మైనర్ ప్రోగ్రామ్, ఓపెన్ ఎలక్టివ్ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులు భారతీయ సాంప్రదాయ కళారూపాలల్లో తమ ప్రతిభను కనబరిచారుఐగిరి నందిని ప్రార్థనతో ఆరంభమైన ఈ వేడుకలో భరతనాట్యం విభాగానికి చెందిన ఉమా శ్రీనిధి ముదపాక, ఐశ్వర్య భట్టు, హరిదాసు విజయ జాహ్నవి, గోవింద లికితలు పుష్పాంజలి, అలరిపు, థిల్లానా ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారు. కూచిపూడి విభాగం నటరాజ స్వామికి పూజా నృత్యంతో ప్రారంభమై రాగమాలిక తాళాలతో ముగిసింది. సాయి రమణి, జ్యోత్స్న, అనన్య, వర్ష, శ్రీవర్షిణి, ప్రేమికారెడ్డి తదితరుల నృత్య విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. కర్ణాటక సంగీతం విభాగంలో విద్యార్థులు శక్తి సహిత గణపతిం, శ్యామలే మీనాక్షి, పలుకే బంగారమాయెనా, గంధము పూయరుగ వంటి కీర్తనలను మధురంగా ఆలపించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రొఫెసర్ అంజు అరవింద్ కన్వీనర్‌గా, డాక్టర్ వై. లలిత సింధూరి సమన్వయకర్తగా వ్యవహరించగా, వైష్ణవి ప్రతివాది కంపేరర్‌గా ఉన్నారు. మోహవాది వాసు విశ్వనాథ శాస్త్రి (వయోలిన్), చంద్రకాంత్ (మృదంగం) తదితరులు సహకరించారు

## జీవితంలో గెలవాలంటే క్రమ శిక్షణ ముఖ్యం



**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 04:** యువత గెలవాలంటే క్రమశిక్షణ ముఖ్యమని మెదక్ ఎంపీ రఘునందన్ రావు విద్యార్థులకు తెలియజేశారు. మంగళవారం మెదక్ పట్టణంలోని స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా యువజనోత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వామి వివేకనంద చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో గెలవాలంటే క్రమశిక్షణ ఒక్కటే మార్గం అన్నారు. బట్టీ చదువులకు స్వస్తి చెప్పి విశ్లేషణాత్మకంగా చదవాలన్నారు. లక్ష్యం చేరాలంటే సోషల్ మీడియాను దూరంగా ఉంచాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మహిళా క్రికెట్లో భారత మహిళా జట్టు విజయం సాధించి 140 కోట్ల మంది భారతీయుల అభిమానాన్ని చురగొన్నారని గుర్తు చేశారు. యువతలో గెలుస్తానని తపన ఉండాలన్నారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశ క్రీడల్లో వెనుకంజులో ఉందన్నారు. దాన్ని మరింత ముందుకు తీసుకుపోవడానికి యువకులందరూ కృషి చేయాలి అన్నారు. ప్రతి వ్యక్తిలో యోగా నిత్యజీవితంలో భాగం కావాలన్నారు. యువకులు తల్లిదండ్రులు ఆశయాలని నెరవేరుస్తూ వాళ్ళ లక్ష్యాలను సాధించాలని కోరారు. తెలంగాణ నుంచి నిక్కత్ జరీన్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్, ప్రశంసా పత్రం అందించి, శలువతో ఎంపీ రఘు నందన్ రావు సత్కరించారుకార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**19 మంది లబ్ధిదారులకు 7 లక్షల 22 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**
నియోజకవర్గ ప్రజల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. మంగళవారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల కు చెందిన 19 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 7 లక్షల 22 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని తెలిపారు. దీని ద్వారా ప్రతి నెల లక్షలాది రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసిలు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి,నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# కాటన్ కాపస్ ఆప్ పై రైతులకు అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**టేక్మాల్(ప్రజాజ్యోతి) నవంబర్ 04 :**
కాటన్ కాపస్ ఆప్ పై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం టేక్మాల్ రైతు వేదికలో శంకరంపేట్ డివిజన్ పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులకు కాటన్ కాపస్ ఆప్ గురించి సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శంకరంపేట్ -అ డివిజన్ పరిధిలో మొత్తం 21,193 మంది రైతులు 34,903 ఎకరాలలో పత్తి పంట సాగు చేశారని ప్రతి గ్రామంలో రైతులకి వ్యవసాయ అధికారులు కాటన్ కాపస్ ఆప్ గురించి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని రైతులు



ఎవరు కూడా దళారులకి అమ్మి మోసపోకుండా ఈ కాపస్ ఆప్ లో అందరు స్లాట్ బుక్ చేసుకొని జిన్నింగ్ మిల్ కు తీసుకోని వచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాలను మానిటరింగ్ చేసేందుకు %ాాబీజ% లా వారీగా లోకల్ కమిటీ లను నియమించి ఎప్పటికప్పుడు రైతులు మద్దతు ధర పొందెల కృషి చేయాలన్నారు. అదేవిధంగా లీగల్ మెట్రాలాజి అధికారులు తేమ కొలిచే యంత్రాలను పరిశీలించాలన్నారు. సీసీఐ అధికారుల పర్యవేక్షణ ఉండాలని అగ్ని ప్రమాదాలు జరగకుండా జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్ని మాపాకశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ జాతీయ ఆహార భద్రత పథకం కింద జొన్న విత్తనాలని 100% రాయితీ పై రైతులకి అందించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ ఇంచార్జి %ఖుు% రాంప్రసాద్ ,మండల రెవెన్యూ అధికారి తులసి రామ్, ఆర్ ఐ సాయి శ్రీకాంత్, వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఇలాకాలో 'ప్రజావాణి' కి సుస్తీ చేసింది!

**అందోలు, నవంబర్03, (ప్రజాజ్యోతి):**
అందోలులో జరిగే ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారా? మీ సమస్య అధికారుల దృష్టికి తీసుకురావాలనుకుంటున్నారా? మీ ఆలోచన ఏదైనా.. సమస్య ఎవరిదైనా.. ఆ దరఖాస్తు బుట్టదాకలే..ఇక్కడ జరిగే ప్రజావాణికి సుస్తీ చేసింది. మీరు అందోలు ప్రజావాణిలో చేసే దరఖాస్తులు బుట్ట దాఖలు కాక మానదు. ఆందోల్ మండల తాసిల్దారు కార్యాలయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో మూడు వారాల క్రితం అందోల్ మండల పరిసర ప్రాంతాల ప్రజలు ప్రయాణంలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి వివరిస్తూ.. అన్నా సాగర్ నుండి దానం పల్లి వరకు రోడ్డు కు ఇరువైపులా దట్టంగా పెరిగి రోడ్డు పైకి విస్తరించిన పిచ్చిమొక్కలను తొలగించాలని కోరుతూ ప్రజావాణిలో దరఖాస్తు చేశారు. అయితే వెంటనే స్పందించి ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడిన ఎమ్మార్వో ఆ తరువాత ఆ విషయాన్ని ఎందుకో పక్కన పెట్టేసారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మండల కేంద్రాల్లో ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం చేపట్టి ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపించాలని ప్రజావాణి కార్యక్రమం కొనసాగిస్తుంది. అయితే కొందరి అధికారుల నిర్లక్ష్యం వల్ల 'ప్రజావాణి' లక్ష్యం నీరు గారుతోంది. అందోలు ఎమ్మార్వో కార్యాలయంలో జరిగే ప్రజావాణి నామమాత్రంగా కొనసాగుతోందని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రజా సమస్యలకు సంబంధించి వినతులు వచ్చినా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, సమస్యల పరిష్కారానికి ఏమాత్రం చొరవ తీసుకోవడం లేదంటూ మండల పరిధిలోని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ప్రజావాణిలో దరఖాస్తు చేసినా కూడా సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల వాహనదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నామమాత్రంగా ప్రజావాణి నడిపించడం ఎందుకని ప్రశ్నిస్తున్నారు. సమస్య పరిష్కారం అవుతుందని ఎంతో ఆశతో ప్రజావాణి కి వచ్చే వారికి చివరకు నిరాశే మిగులుతుందని, ప్రజా సమస్యల పట్ల పట్టింపులేని ప్రజావాణి ని నిర్వహించడం వలన ఉపయోగం ఏమిటని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

## రంగారెడ్డి జిల్లా రోడ్డు ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డాక్టర్ డి ఓం ప్రకాష్

**నారాయణఖేడ్, నవంబర్ 4 (ప్రజాజ్యోతి)**రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పట్ల ప్రముఖ సామాజిక సేవకర్త, ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ డి. ఓం ప్రకాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ప్రభుత్వం బాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని, రోడ్లపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ఆత్మహత్య చేసుకున్న కానిస్టేబుల్ మృతదేహానికి నివాళి

**డీఎస్పీ వెంకట్ రెడ్డి. నారాయణఖేడ్**



**కల్హే ర్. 4.. నవంబర్,** ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలో సోమవారం ఆత్మహత్య చేసుకున్న కానిస్టేబుల్ కోటరీ సందీప్ కుమార్ మృత దేహానికి పూల మాలలు వేసి నారాయణాఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి కల్హేర్లో మంగళవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సందీప్ తల్లిని ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం రూ.25 వేలను అందించారు. సహాయ సహకారాలు అందిస్తామని ఎస్.ఐ. జి. నారాయణ, హరికృష్ణ సిబ్బంది ఉన్నారు..

## గుర్తుతెలియని బిక్షగాడు చికిత్స పొందుతూ మృతి



**కొండాపూర్ ప్రజా జ్యోతి**
మండల పరిధిలోని మునిదేనుపల్లి గ్రామ శివారులో గుర్తుతెలియని మృతదేహం గుర్తించబడింది. సోమవారం ఓ ప్రకటనలో ఎస్సై సోమేశ్వరి మాట్లాడుతూ గుర్తుతెలియని మగ వ్యక్తి అందజ 35-40 సంవత్సరాల మధ్య వయస్సు ఉంటుందని ఈ వ్యక్తి మునిదేవునిపల్లి గ్రామ శివారులో రోడ్డు ప్రక్కన పడి వున్నాడన్నారు.ఆ వ్యక్తి బిచ్చమెత్తుకుని తింటు రోడ్డు ప్రక్కలనే పడుకునేవాడని గత మూడు రోజుల నుండి ఏమి తినకుండా రోడ్డు పక్కలనే కదలలేని స్థితి లో పడి వున్నాడు ఆదివారం రాత్రి 7 గంటలకు సమాచారము తెలియగా ఆతన్ని సంగారెడ్డిలోని ప్రభుత్వ అసుపత్రిలో చెర్పించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం 11 గంటలకు చనిపోయాడని తెలిపారు ఈ వ్యక్తి ఆచూకీ తెలిసినవారు కొండాపూర్ పోలీస్ స్టేషన్, ఫోన్ నంబర్లకు 8712656748, 8712656722 సమాచారం ఇవ్వగలరని అన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆదేశాలు లెక్కచేయని రెవెన్యూ అధికారులు

**టీఎం టైర్స్ కంపెనీపై నాలుగు కోట్ల బకాయిల ఫిర్యాదు**

**కాలకల్ గ్రామంలో అక్రమ నిర్మాణాలు ప్రభుత్వానికి ఆదాయ నష్టం.**

**తూప్రాన్ ఆర్డీవో, మాజీ తహసీల్దార్ నిర్లక్ష్యం ఆరోపణలు**



**మనోహరాబాద్, నవంబర్ 04 ( ప్రజా జ్యోతి )** మెదక్ జిల్లా కాలకల్ గ్రామపంచాయతీ పరిధిలో అనుమతి లేకుండా జరుగుతున్న పరిశ్రమ నిర్మాణాలపై రెవెన్యూ డివిజనల్ కార్యాలయం చర్యలు తీసుకోవాలని ఇప్పటికే మెమో నం.119/2005 ద్వారా సూచించినప్పటికీ, సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు.టీఎం టైర్స్ అండ్ ట్యూబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయ నష్టం కలిగించిందని, కంపెనీ నుండి రూ.4,04,16,483 విద్యుత్ చార్జీలు బకాయిగా ఉన్నాయని ఫిర్యాదుదారులు తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రొసీడింగ్ నం.1923/2021 ప్రకారం విద్యుత్ బకాయిలను రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఇప్పటి వరకు రికవరీ చర్యలు ప్రారంభం కాలేదని తెలిపారు.గ్రామస్థులు సునీల్, పురం గిరిధర్, బంటు నాగేష్, ఇంద్రసేన యాదవ్, సునీల్ కుమార్, ఉట్ల రమేష్ తదితరులు ప్రజావాణిలో కలెక్టరుకు ఫిర్యాదు చేశారు.వారు తెలిపారు టీఎం టైర్స్ సంస్థ 1980 పైసల భూమిపై చిన్న షెడ్డు అనుమతి తీసుకుని, తరువాత పెద్ద స్థాయిలో నిర్మాణాలు చేపట్టి పన్నులు, విద్యుత్ బిల్లులు చెల్లించలేదని చెప్పారు.తూప్రాన్ ఆర్డీవో మాజీ తహసీల్దార్ నిర్లక్ష్యం వహించడం వల్ల రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయని, ఆ భూములను ప్రొహిబిటెడ్ లిస్టులో పెట్టాలని, కంపెనీ డైరెక్టర్లపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కలెక్టర్‌ను కోరారు.

## ఆర్టీసీ పుణ్యక్షేత్రాల దర్శన సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**తక్కువ ఖర్చుతో భక్తులకు సౌకర్యం..ఎమ్మెల్సీ అంజిరెడ్డి**

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురంలో ఎమ్మెల్సీ డా.చిన్నమైల్ అంజిరెడ్డి నివాసంలో సోమవారం ఆర్టీసీ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ హెచ్‌సీయూ డిపో మేనేజర్ శ్రీనాథ్ గౌడ్, ఎండీ ఇసాక్, పటాన్‌చెరు డిపో మేనేజర్ ఎండీ అక్బర్ తదితరులు ఎమ్మెల్సీకి 'పుణ్యక్షేత్రాల దర్శనం' పథకం వివరాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, "ప్రైవేట్ వాహనాలతో పోలిస్తే తక్కువ ఛార్జీలతో, సురక్షితంగా భక్తులు పుణ్యక్షేత్రాలను దర్శించుకునే అవకాశం కల్పిస్తున్న ఆర్టీసీ ప్రయత్నం అభినందనీయమైనది" అన్నారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ప్యాకేజీలను అందిస్తున్న సంస్థ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టూర్స్ ప్యాకేజీలపై పెద్ద



ఎత్తున ప్రచారం చేసి ప్రతి భక్తుడి కి ఈ సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, ఆర్టీసీ అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

### ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి,



**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 4**
విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు స్పష్టం చేశారు.
జిల్లా పర్యటనలో భాగంగా కౌడిపల్లి మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల ను తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు,విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు.తల్లి తండుల తో సమావేశం నిర్వహించాలన్నారు. విద్యార్థులకు మాంసాహారం ,చికెన్ మెనూ ప్రకారం పెట్టడం లేదని విద్యార్థులు చెప్పారని, ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా నాణ్యమయిన బోజనానికి కట్టుబడి ఉందన్నారు.ప్రతి విద్యార్థికి ఆహారం తినే హక్కు రాజ్యాంగం కల్పించిందని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు.ఫుడ్ కమిషన్ చైర్మన్,సభ్యులు ఆనంద్, గోవర్ధన్ రెడ్డి , శారద, భారతి, జ్యోతి, ఈ కార్యక్రమంలో డి ఈ ఓ రాధకిషన్, డి డబ్ల్యు ఓ హేమ భార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, డిటిడిఓ నీలిమ, తహసిల్దార్ కృష్ణ, ఎంపీడీవో శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్, హెచ్ డబ్ల్యు ఓ జయరాజ్, యాదయ్య పద్మజ మాజీ కౌడిపల్లి సర్పంచ్ చిలుముల వెంకటేశ్వర రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిన్నం రెడ్డి తదితరులు ఉన్నారు.

## కార్తీక పౌర్ణమి వేడుకలకు సిద్ధమైన బీరంగూడ ఆలయం



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి**అమీన్ పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో నేడు జరగనున్న కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్షలాది మంది భక్తులు విచ్చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ తెలిపారు,కార్తీక మాసాన్ని పురస్కరించుకొని గుట్టపైన ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని, క్యూలైన్ టోకెన్ ల ద్వారా దర్శనాలు, అభిషేకాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు,అలాగే దీపోత్సవం కోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అవసరమైన సౌకర్యాలు కల్పించామని ఆయన అన్నారు.

# పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే పార్టీని మరింత బలోపేతం చేస్తా

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత**
**పులిమామిడి నవీన్ గుప్తా**



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 04:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతగా కొనసాగుతున్న శివ్వంపేట మాజీ సర్పంచ్ పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తాను నూతనంగా మండల పార్టీ అధ్యక్షులుగా నియమించే అవకాశాలు కనిపిస్తున్నాయి,,ఈ విషయంపై నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ద్వారా పార్టీ అధిష్టానం వర్గం కూడా వివరాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది,2013 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత నవీన్ గుప్తా శివ్వంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పై కీలకంగా వ్యవహరిస్తున్న విషయం అందరికీ తెలిసిందే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పుడు నుండి జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,నర్సాపూర్ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి,కూడా శివ్వంపేట మండలంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఏ కార్యక్రమమైనా నవీన్ గుప్తాను కీలకంగా వారి వెంట ముఖ్య నాయకుడిగా ఉంచుకుంటున్నారు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టాన వర్గం ఎటువంటి పిలుపునిచ్చిన నవీన్ గుప్తా దగ్గరుండి కార్యక్రమాలు విజయవంతం చేస్తూ వస్తున్నారు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధిష్టాన వర్గంపై తనకు పూర్తి నమ్మకం ఉందని,తనకు మండల పార్టీ అధ్యక్ష పదవి ఇస్తే రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో అధికార పార్టీ ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నాయకులు కార్యకర్తల తో కలిసి గెలిపిస్తానని నవీన్ గుప్తా అంటున్నారు,ఈ సందర్భంగా నవీన్ గుప్తాను ప్రజాజ్యోతి ప్రతినిధి పలకరించగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పై తనకు పూర్తి నమ్మకం ఉంది అని తనకు అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు,రైతు రుణమాఫీ, అర్హులైన వారికి పింఛన్లు,అందరికీ అందే విధంగా కృషి చేస్తానని అన్నారు,జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తోపాటు మండలంలోని ముఖ్య నాయకులు కార్యకర్తల అండదండలు తనకు ఉన్నాయని నవీన్ గుప్తా తెలిపారు,రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు,

## గుమ్మడిదలలో ఘనంగా సదర్ ఉత్సవాలు




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రం లో సోమవారం రాత్రి యాదవ సంఘం ఆధ్వర్యంలో సదర్ పండుగను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేస్తూ, పాడి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ గోవులను పూజించి దున్నపోతులను అలంకరించి మంగళహారతులు ఇచ్చారు. సాంప్రదాయంగా అలంకరించిన దున్నపోతులు విన్యాసాలతో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి సంవత్సరం సదర్ పండుగను ఘనంగా నిర్వహించడం యాదవ సంఘం ఐక్యతకు నిదర్శనం అని ఈ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది. పశువులు రైతులకు ప్రాణం. వాటి సంరక్షణే సదర్ పండుగ సారాంశం"

## తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 04:**తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా నూతన కమిటీ కార్యవర్గం ఎన్నిక మంగళవారం నాడు జరిగింది, జిల్లా అధ్యక్షులుగా అంతంగారి వెంకటేశం,జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్,ఉపాధ్యక్షులు కే.అశోక్ రెడ్డి,ఉపాధ్యక్షులు నరేందర్,ప్రధాన కార్యదర్శి మామిడి నర్సారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మిరియాల చంద్రశేఖర్,ముఖ్య సలహాదారుడు గా కొండ ఎల్లంయాదవ్, కార్యదర్శిలు గా బోయని రమేష్ యాదవ్, కార్యదర్శి యేసయ్య, కోశాధికారిగా కురుమ బేతయ్య,కార్యవర్గ సభ్యులు పరశు యాదవ్,కే.మహేష్ నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది,

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి.. అన్ని కోణాల నుంచి దర్యాప్తు.



**కల్హే ర్. 4. నవంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన ఘటన జరిగింది. పోలీస్ శాఖ అందించిన వివరాల ప్రకారం కల్హేర్ మండలానికి చెందిన వడ్ల సత్యం(52) శివారులోని పాత బడిన చెరుకు ఫ్యాక్టరీ వద్ద శవమై పడి ఉన్నాడు. మృతదేహాన్ని మంగళవారం చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మద్యానికి బానిసై పని చేయకుండా తిరిగేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఖేడ్ ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించారు. పోస్ట్ మార్టం తర్వాత మృతి నీ కుటుంబ సభ్యులకు మృతుదేహాన్ని అందించేస్తామని పోలీస్ శాఖ ఏఎస్ఐ నారాయణ తెలిపారు

# పౌష్టికాహారం రాజకీయ పథకం కాదు

**మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 04:** మెదక్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ఓరగంటి ఆనంద్, మూలుకుంట్ల భారతి, రంగినేని శారద లు మంగళవారం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. నర్సాపూర్ చేరుకున్న కమిషన్ చైర్మన్, సభ్యులకు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ , జిల్లా అధికారులు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. నర్సాపూర్ పట్టణంలోని రేషన్ షాప్ నెంబర్ 1741014 ను, ఎం ఎల్ ఎస్ పాయింట్ ను, రెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని, కొడిపల్లి మండలం లోని ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. పర్యటన అనంతరం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పౌష్టికాహారం అనేది ఏ ప్రభుత్వ పథకం కాదని, ఇది రాజ్యాంగమైన హక్కు అన్నారు.రేషన్ షాపుల్లో ఫిర్యాదుల బాక్సులను, ఫిర్యాదులు స్వీకరించే అధికారుల పేరు హోదా ఫోన్ నెంబర్లను నోటీస్ బోర్డులు ఏర్పాటు చేయాల న్నారు.అంత్యోదయ కార్డు కలిగిన వారికి చక్కెర ఇవ్వడం లేదని, తూకంలో తేడాలు ఉన్నాయ ని, ఎం ఎల్ ఎస్ పాయింట్లో సిబ్బంది సరిగా ప్రవర్తిస్తలేరనే రాతపూర్వక ఫిర్యాదులు అందాయన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకి ఇచ్చే గుడ్డు సైజు చాలా చిన్నగా ఉందని, పిల్లలు



ఆడుకునే ఆట వస్తువులను అధికారుల పర్యటన వచ్చినప్పుడు మాత్రమే చూపించ కుండా, అంగన్వాడి సమయాల్లో పిల్లలకు ఆట వస్తువులు ఇవ్వడం ద్వారా మానసిక పరిపక్వత వస్తుందన్నారు. రెడ్డిపల్లి హైస్కూల్లో మధ్యాహ్న భోజనం సరిగా లేదని, మధ్యాహ్న భోజనం పంపిస్తున్న నిర్వాహకులకు అధికారులు నోటీసులు ఇచ్చి, రాతపూర్వక సమాధానం ఇవ్వాల న్నారు. జిల్లాలో ఉన్న దాదాపు లక్ష మంది విద్యార్థులకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేసి రిపోర్ట్ అందించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో మరింత ముందుకెళ్లాలని తెలిపారు. ఫుడ్ కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్ మాట్లాడుతూ ఆహారం ఒక హక్కుగా రాజ్యాంగం కల్పించిందన్నారు. ప్రతి పాఠశాల , అంగన్వాడీలలో తల్లిదండ్రులతో సమావేశ ఏర్పాటు చేయాలన్నారు. తల్లిదండ్రుల కమిటీలు కూడా వేసి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. వంటగదిని పూర్తిగా శుభ్రపరిచి దుమ్ము ధూళి లేకుండా పరీక్షించి మధ్యాహ్న భోజనం వండాలని అధికారులకు సూచించారు. గర్భిణీ స్త్రీలకు, ప్రసూతి స్త్రీలకు ప్రభుత్వ నుంచి వచ్చే ఆహార పదార్థాలు అందించాలన్నారు. వారికి నగదు రూపంలో వచ్చే ఆరువేల రూపాయలు పథకాన్ని అమలు చేసి పేదవారికి సహాయం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఫుడ్ కమిషన్ చైర్మన్, సభ్యులు చేసిన ఆదేశాలను తూచ తప్పకుండా పాటించి, అధికారుల సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో , జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ,డి ఈ ఓ రాధకిషన్, బి డబ్ల్యు ఓ హేమ భార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డీఓ మైపాల్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**దుర్గామాతను దర్శించుకున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

మెదక్ (ప్రజాజ్యోతి ) ఏడు పాయల దేవస్థానం లో మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి , పూలమాలలు శాలువాతో సత్కారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. వారి వెంట అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీఓ మైపాల్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస చారి తదితరులు ఉన్నారు.

